


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

శుక్రవారం 1 ఆగస్టు 2025 10 పేజీలు



### అభివృద్ధి పనులను
# యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి
- నగరంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్
- క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన



**సూర్య నిజామాబాద్ జిల్లా పతినిధి**

నిజామాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మరిన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, అబివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాగు నీటి సరఫరాను మెరుగు పర్చేందుకు అమృత్ 2.0 పథకం కింద ఖానాపూర్, కాలూర్‌లలో నిర్మిస్తున్న ఈ.ఎల్. ఎస్. ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. మైల్‌స్టోన్ ప్రకారం నిర్ణీత గడువు లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనుల ప్రగతి గురించి అధికారులను, కాంట్రాక్ట్ సంస్థ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాప్యానికి తావు లేకుండా ఆయా విభాగాల వారీగా పనులను విభజించుకుని, ఏకకాలంలో జరిగేలా (మిగతా 2లో)





### అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు
# మంజూరు చేస్తాం

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య, నాగిరెడ్డి పేట్**

రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తామని, పేదల ఆకలి తీరుస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆయన గురువారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నాగిరెడ్డి పేట, గోపాల్ పేట గ్రామాలకు మంజూరైన కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. రేషన్ కార్డులు లేని అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నదని ఆయన తెలిపారు. రేషన్ కార్డుల పైన లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందిస్తున్నదని ఆయన తెలిపారు. రేషన్ కార్డులు రాని ప్రజలు ఆందోళన పడోద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను మంజూరు చేస్తామన్నారు. రేషన్ కార్డులు అందించడం నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని గాంధారి ,లింగంపేట్ ,నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలకు 6934 కొత్త రేషన్ కార్డులు అప్రూవ్ (మిగతా 2లో)

# వన క్షేమమే.. మన క్షేమం..

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య- బిక్కనూర్**

వన క్షేమమే.. మన క్షేమమని అందుకే ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటి క్షేమానికి కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని సౌత్ క్యాంపస్‌లో వన మహోత్సవం సందర్భంగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ,గ్రామీణ (మిగతా 2లో)



### జిల్లాలో 30, 30(ఎ)
# పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**


కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఆగష్టు 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని (మిగతా 2లో)




# కళ్యాణ లక్ష్మి, షాధిముభారక్ పథకాలు పేదలకు వరం

- బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి

**సూర్య-బాన్సువాడరూరల్** 2లో





# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కాలూర్ లో ట్యాంక్ నిర్మిస్తున్న ప్రాంతానికి ఆనుకుని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నందున, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అవసరమైన సామాగ్రిని, సరిపడా సంఖ్యలో కూలీలను వినియోగిస్తూ నిర్విరామంగా పనులు జరిపించాలని, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. దుబ్బ ప్రాంతంలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ విస్తరణ పనులను పరిశీలించారు. పనులు మందకొడిగా సాగడం పట్ల కలెక్టర్ గుత్తేదార్లను నిలదీశారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని, పైప్ లైన్ విస్తరణతో పాటు నల్లా కనెక్షన్ల నూతన పైప్ లైన్ పనులను కూడా ఏకకాలంలో సమాంతరంగా చేపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఖలీల్ వాడి, అహ్మదిబజార్ సమీకృత వెజ్-నాన్వెజ్ మార్కెట్ యార్డులను కలెక్టర్ సందర్శించి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడువు లోపు పనులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని అన్నారు. ఏ చిన్న పని కూడా పెండింగ్ లో ఉండకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాత గంజును సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఆక్రమణల వల్ల ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి కలెక్టర్ దృష్టికి తేగా, తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం నాగారంలోని రాజీవ్ గృహకల్ప భవన సముదాయాలను పరిశీలించారు. లబ్దిదారులకు వాటిని కేటాయించేలా అవసరమైన మరమ్మతులు చేయించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఆకతాయిలు, అసాంఘిక శక్తులను నిలువరించేందుకు వీలుగా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా బయో మైనింగ్ సులభం అవుతుందని అన్నారు. మరింత పెద్ద మొత్తంలో కంపోస్ట్ తయారీ కోసం అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.

**- బస్తీ దవాఖాన, పాఠశాల ఆకస్మిక తనిఖీ**

కాగా, ఖానాపూర్ లోని కమ్యూనిటీ హాల్ లో కొనసాగుతున్న బస్తీ దవాఖానాను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్సల కోసం వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పీ.హెచ్.సీ తరహాలోనే అన్ని రకాల సేవలు అందిస్తూ, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. కాగా, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించిన వ్యర్థాలను రోజువారీగా సేకరిస్తూ నిర్దేశిత ప్రాంతంలో డిస్పోజ్ చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇన్సినరేటర్ జిల్లాలో అందుబాటులో ఉన్నందున బయో వేస్టేజ్ ప్రక్రియ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ కాలూర్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి, మధ్యాహ మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. మెనూలో పొందుపర్చిన విధంగా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని హెచ్.ఎంకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, ఈ.ఈ మురళీమోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తాం.

**(మొదటి పేజీ తరువాయి)**

కాగా అందులో మొదటి విడతగా 2616 కార్డులను పంపిణీ చేస్తున్న తెలిపారు. తమ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు ఉత్తమ బోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన లెక్చరర్లను కోరారు. అనంతరం ఆయన మాల్తుమ్మెద శివారులోని 834 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. తెలంగాణ వేర్ హౌసింగ్ స్టోరేజ్ గోదాం నిర్మాణం కోసం 9 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని అధికారులు కేటాయించగా ఇట్టి స్థలాన్ని ఆయన జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్,డీసీఎస్ వో మల్లికార్జున్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, నాగిరెడ్డిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో ప్రభాకర్ చారి , ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,ఏఎంసి డైరెక్టర్ నాగేశ్వర్, లక్ష్మణ్ ఠాగూర్,ఇమామ్, గులాం హుస్సేన్, శ్రీరామ్ గౌడ్, సురేందర్ గౌడ్, సాయ గౌడ్, షాహిద్ పాష,ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**(మొదటి పేజీ తరువాయి)**

తెలిపారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య ఇందూర్**



జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మోపాల్ మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోడౌన్ కు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కాగా, ఎరువుల నిల్వలతో కూడిన వివరాలను స్టాక్ బోర్డు పై తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్ని ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాలలో విధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.

# వన క్షేమమే మన క్షేమం

**(మొదటి పేజీ తరువాయి)**



ఉపాధి హామీ సంస్థల ఆధ్వర్యంలో దక్షిణ ప్రాంగణంలో 15వేల మొక్కలను నాటారు.30 వేల మొక్కలు నాటడంలో భాగంగా గతంలో 15వేల మొక్కలు నాటగా, మరో 15 వేల మొక్కలను గురువారం నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని రక్షిస్తే అవి ఆక్సిజన్ ఇస్తూ మనకు రక్షణ కల్పిస్తాయన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. సౌత్ క్యాంపస్ లో వనమహోత్సవం ద్వారా సామూహికంగా 30 వేల మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం వన మహోత్సవాన్ని భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా చెయ్యాలని భావించింది తెలిపారు. అందుకే విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. మొక్కలు నాటడమే కాదు వాటిని రక్షించాలని పిలుపునిచ్చారు.అమ్మ పేరుపై ఒక మొక్క నాటి రక్షించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.మొక్కలు స్పాన్సర్ చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ యాలాద్రి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్ ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సురేందర్,ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి,ఎమ్మార్వో సునీత, ఏపీవో రాధిక,సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి సౌత్ క్యాంపస్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# కళ్యాణ లక్ష్మి, షాధిముభారక్ పథకాలు పేదలకు వరం.

**సూర్య-బాన్సువాడరూరల్**

కళ్యాణ లక్ష్మి, షాధిముభారక్ పథకాలు పేద ప్రజలకు వరం అని, పేదవారు ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లబాద్ మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాధిముభారక్ 99 చెక్కులను పంపిణీ చేశారు. బాన్సువాడ మండలంలోని 46 మంది లబ్ధిదారులకు 46,05,336/- రూపాయలు , బీర్కూర్ మండలంలోని 30 మంది లబ్ధిదారులకు 30,03,480/- రూపాయలు, నసురుల్లబాద్ మండలంలోని 23 మంది లబ్ధిదారులకు 23,02,668/- రూపాయలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాధిముభారక్ పథకాలు ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు.మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల శ్రీనివాస్, నాయకులు జంగం గంగాధర, దుద్దాల అంజిరెడ్డి,పిట్ల శ్రీధర్, ఎజాజ్, కాలేక్, నార్ల ఉదయ్, ఎండి దావూద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహంతో ప్రైవేట్ ఆస్పత్రి ఆందోళన

**సూర్య బాన్సువాడ రూరల్**



వైద్యుల నిర్లక్ష్యంవల్లే బాలుడు మృతి చెందాడని ఓ ప్రైవేట్ ఆస్పత్రి ముందు ఆందోళన దిగారు.బాన్సువాడ పట్టణం లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్లనే భాను ప్రసాద్ (16) బాలుడు మృతి చెందాడని మృత దేహాన్ని ఆస్పత్రి ఆవరణలో ఉంచి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. బిచ్కుంద మండలం శాంతాపూర్ గ్రామానికి చెందిన బాలుడు మంగళవారం రాత్రి జ్వరం తో ఆస్పత్రిలో చేరాడు. పరిస్థితి విషమించినా ఎవరూ పట్టించుకోలేదని, ఉదయం నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తీసుకు వెళ్లాలని వైద్యులు సూచించగా నిజామాబాద్ తీసుకెళ్లారు. పరిశీలించిన వైద్యులు బాలుడు మృతి చెందినట్లు తెలపడంతో మృతదేహాన్ని అంబులెన్స్ లో బుధవారం రాత్రి బాన్సువాడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకొచ్చి మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. పోలీసులు సంఘటనకు చేరుకుని కుటుంబ సభ్యుల్ని సముదాయించే ప్రయత్నం చేశారు. పట్టణ సీఐ అశోక్ కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి, ఆందోళన విరమింప చేశారు.

పుట్టినరోజు శుభాకాంక్షలు

Happy birthday!




చిన్నారి
శృతికి
జన్మదిన శుభాకాంక్షలు
ఆశీస్సులతో...
పండారి నాథ్
ఉపాధ్యాయులు

Happy birthday!

# పార్టీని బలోపేతం చేయడమే సిపిఐ నాయకుల లక్ష్యం

## - జిల్లా కార్యదర్శి దశరథ్ -పట్టణ సిపిఐ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో. కామారెడ్డి పట్టణ సిపిఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో వర్షాకాలం వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు అనేక ఇబ్బందులతో రోడ్లు సరిగలేక మౌలిక వసతులు నీటి సౌకర్యం లేక విష జ్వరాలతో అనేక ఇబ్బందులకు గురయ్యారని అధికార యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరించాలని ఆయన అన్నారు పట్టణ ప్రజలు విష జ్వరాలతో ప్రైవేట్ ఆసుపత్రులలో చేరడం జరిగిందని కనీస డ్రైనేజీ తాగడానికి నీళ్లు రోడ్లు సరిగలేక పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని వారన్నారు అలాగే కామారెడ్డిలో ఫర్టిలైజర్ షాప్ లో కామారెడ్డి రైతులకు నకిలీ విత్తనాలు అధిక రేట్లకు అమ్మడం జరుగుతుందని అదేవిధంగా మంచు నేనే ఆయిల్ మిల్లు సంబంధించిన ఆయిల్ కల్తీ వల్ల పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు అనారోగ్యాలకు గురవుతున్నారని అట్లాగే ప్రొఫైల్ స్కూల్ వద్దగల రైల్వే బ్రిడ్జి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పాలకులు మారిన సమస్య యధావిధిగా పైన బ్రిడ్జి కింద పోవడానికి ప్రజలు సౌకర్యం లాంటి బ్రిడ్జి నిర్మించాలని ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే మరియు అధికార పార్టీ నాయకులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని వారన్నారు అదేవిధంగా కామారెడ్డి ప్రాంతంలో అక్రమంగా ఇండ్ల నిర్మాణం కొనసాగుతున్న మున్సిపల్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని టీచర్స్ కాలనీ బతుకమ్మ కుంట విద్యానగర్ అశోక్ నగర్ చర్చి ప్రాంతం వాంబే కాలనీ ఇంద్రనగర్ కాలనీ లాంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ మాఫియా పార్టీలకతీతంగా వ్యవహరిస్తున్నారని . అట్లాగే నిత్య ధరలు ఆకాశాన్ని అంటుతున్నా యని వీటిని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని వారన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు




ఇచ్చిన హామీలను ఇందిరమ్మ పథకం పూర్తిగా సమీక్ష చేయాలని నిరుపేదలకు ఇండ్లు స్థలమున వారికి ఐదు లక్షల రూపాయలు మరియు పెన్షన్లు రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలను గ్యాస్ ధర లాంటి పెట్రోల్ తగ్గించాలని వారన్నారు ఈ సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. మరియు ఆగస్టు 6 తేదీన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు గారు. కొత్తగూడెం ఎమ్మెల్యే గారు మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి .పద్మ గారు. మరియు సిపిఐ కామారెడ్డి సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి గారు ప్రముఖ న్యాయవాది హాజరవుతారని వారన్నారు అనంతరం. కామారెడ్డి సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శిగా. పి బాలరాజ్. సహాయ కార్యదర్శులుగా. కే శ్రీనివాస్ రాజి రెడ్డి. పట్టణ కోశాధికారిగా ఎండి . రఫిక్. పట్టణ కమిటీ సభ్యులుగా డి అశోక్ భీమయ్య ఎం ప్రవీణ్ బాజీ పి శివప్రసాద్ అఖిల శ్యామల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# ఎన్ఆర్ఇజిఎస్ ఆధ్వర్యంలో గ్రామసభ

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద( ఎన్ఆర్ ఇజిఎస్) నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం వారి ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పాల్గొన్న గ్రామ ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా (ఐఓఆర్ఏ) ఇండియన్ ఓసియన్ రిమ్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా కార్బన్ క్రెడిట్ కింద మొక్కలు పెంచే వారికి ఏ విధంగా లాభాలు పొందే అవకాశం ఉందనే అంశంపై పూర్తిగా వివరించారు. గత సంవత్సరం 24 ఆగస్టు నెలలో ప్యారిస్ దేశంలో జరిగిన సదస్సులో పాల్గొన్న 192 దేశాల సమా వేశంలో మన దేశానికి ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటితే వచ్చే డబ్బులు గ్రామపం చాయతీకి చెందుతాయి. ఒకవేళ సొంత భూమి కలిగి ఉన్న వారు మొక్కలు పెంచితే ఐఓ ఆర్ఏ సంస్థ ద్వారా నేరుగా రైతుకు డబ్బులు చెల్లిస్తారు. అంతేకాకుండా పెంచిన మొక్కలను సంస్థ వారు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. ఏ రకం మొక్కలు పెంచారు, మొక్క వయస్సు, వాటి ఎత్తు, కాండం, యొక్క చుట్టుకొలతలు సేకరిస్తారు. మొక్క ఆరోగ్య పరిస్థితిని సంస్థ వారు పూర్తిగా అధ్యయనం చేస్తారు. నాటిన మొక్క ఎన్ని సంవత్సరాలు బ్రతుక గలుగుతుందనే విషయాన్ని సైతం పరిశీలించడం జరుగుతుంది. వీటి ఆధారంగా సంస్థ వారు డబ్బులు చెల్లించే అవకాశం ఉంది. పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా చెట్లు పెంచి వాతావరణాన్ని కాపాడడం కోసం, ఈ సంస్థ పని చేయనుంది. ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే గ్రామసభ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల, ఎం పి ఓ శ్రీధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైపోద్దీన్, ఉపాధి హామీ టెక్నీషియన్స్ అసిస్టెంట్ గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ తో పాటు అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రేమ్ చంద్ జయంతి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, మాట్లా డుతూ ప్రేమ్ చంద్ నవలా చక్ర వర్తి అని పేద, మధ్య తరగతి స్థితిగతులపై చక్కని ఉపన్యాసాలు, కథలు రాశారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళా శాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ గణేష్, హిందీ ఉపాధ్యా యులు రేష్మ సుల్తానా, షేక్ ముబాషీర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**సూర్య బోధన్ రూరల్**



బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు మరియు విధుల కేటాయింపును పరిశీలించారు. రోజువారి వచ్చే రోగుల గురించి మరియు మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిరంతరం మెరుగైన ఆరోగ్య సేవలను మరియు రోగులకు సకాలంలో చికిత్స అందించాలని సూచించారు.

# సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, శాస్త్ర సాంకేతిక సమకాలీన అంశాలతో బోధించాలి

**సూర్య బాల్కొండ**




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిసాన్ నగర్ లో నిర్వహించిన సాంఘిక శాస్త్ర కాంప్లెక్స్ సమావేశాలను ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధా న్యత ఇస్తుందని కావలసిన మౌలిక సదుపాయాలను, ఉపాధ్యాయులను కొరత లేకుండా అందిస్తుందని, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను విద్యా ర్థులకు అందించాలని సూచించారు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అనుని త్యం సమకాలీన అంశాలను పాఠ్యాంశాలతో క్రోడికరించి బోధించాలని, సాంకేతిక అంశాలను కూడా జోడించి బోధించినట్లయితే విద్యార్థులు ఎప్ప టికి కూడా మర్చిపోరని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాఠశాల సము దాయ సమావేశాలు , ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర విద్యా సిబ్బంది ఒకరితో ఒకరు వారి పాఠశాలలో బోధించుతున్న తీరును అందరూ ఒకచోట కలిసి చర్చ, విద్యా విషయాలు, సమస్యలను పరిష్కరించడానికి మంచి వేదికగా ఉపయోగపడుతుందని, ముఖ్యంగా సాం ఘిక శాస్త్రం వంటి ప్రత్యేక సబ్జెక్టుల కోసం, ఈ సమావేశాలు ఉపాధ్యాయు లకు ఒకరి అనుభవం నుండి మరొకరు నేర్చుకోవడానికి మరియు విద్యార్థు ల అభ్యసనను మెరుగుపరచడానికి ఒక వేదికగా ఉపయోగపడతాయనీ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ గా క్యాతం నరేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలూరు , వేల్పూర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ, నేళ్ల శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెండో రా బాల్కొండ, మెండోరా, ముప్కాల్, ఆర్మూరు, ఆలూరు తదితర మండలాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

## - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి శాసనసభ సభ్యులు మదన్ మోహన్ రావ్ జన్మదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో సదాశివనగర్ మండల కేంద్రంలోని వైశ్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రక్తదాన శిబిరాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శిబిరంలో రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్తనిల్వలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు బిడ్డర్ల ను ఎంపిక చేసిన కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా పరిధిలోని ఆంగన్ వాడీ కేంద్రాలు మరియు రెసిడె న్షియల్ విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లకు 2025-26 సంవత్సరానికి అవసరమైన గుడ్ల సరఫరా కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో భాగంగా, టెక్నికల్ బిడ్‌లను తేది జూలై 31 న ఉద యం 11:00 గంటలకు కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్, కామారెడ్డి లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ (DPC) చైర్మన్ ఆసీస్ సాంగ్వన్ ఆధ్వర్యంలో, DPC సభ్యుల సమక్షంలో, బిడ్డర్ల సమక్షంలో తెరవడం జరి గింది. ఇద్దరు బిడ్డర్లు మాత్రమే పాల్గొనటం జరిగినది. బిడ్డర్ల నుండి అందిన టెక్నికల్ బిడ్‌లను నిబంధనల ప్రకారం పరిశీలించడం జరిగింది అని అర్హత కలిగిన బిడ్డర్లను ఆర్థిక బిడ్డుల దశకు ఎంపిక చేయడం జరి గినది అని పత్రిక ప్రకటన ద్వారా తెలపటం జరుగుతుంది.

# బీఎస్పీ మోపాల్ మండల కమిటీ ఏర్పాటు

**సూర్య - మోపాల్**

బహుజన సమాజ్ పార్టీ (బీ ఎస్పీ) మోపాల్ మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ రూరల్ నియోజిక వర్గం ఇంచార్జి నీరడి లక్ష్మణ్ తెలిపారు. పార్టీ సమావేశమై బలోపేతనికి కృషి చేయడం, తదితర అంశాలపై చర్చించి నట్లు పేర్కొన్నారు. బీఎస్పీ మండల అధ్యక్షులుగా రొడ్డ అనిల్, ఉపాధ్యక్షుడుగా బైండ్ల సతీష్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి జల్పత్, కార్యదర్శిగా ప్రసాద్, కోశాధికారిగా ప్రదీప్ నియమించారు. నియోజిక వర్గం కార్యదర్శి ప్రభుదాస్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ అధికారిని సన్మానించి న్యాయవాదులు

**సూర్య ఇందూర్**



కార్మిక శాఖ లో నిజామాబాద్ జిల్లా కార్మిక శాఖ అధికారి పల్నా టి యోహాన్ ను గురువారం రోజు పదవీ విరమణ చేస్తున్న సందర్భం గా ఆయన కార్యాలయంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శాలు వాలతో కప్పి న్యాయవాదులుఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మా ట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయడం జరిగిందని భవిష్యత్తులో ప ప్రజా సేవలో ముందుండాలని కోరారు కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ చీఫ్ కౌన్సిల్ రాజ్కుమార్ సుబేదార్ న్యాయవాదులు మామిడి విక్రం రెడ్డి శామ్ రతన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్రా వాహనం చోరీ

**సూర్య -మోపాల్**

మోపాల్ మండలంలోని కంజర గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణ ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. రోడ్డుపక్కన వాహనం నిలిపి పొలం పనులు చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి వాహనానికి ఉన్న తాళంతో ఆన్ చేసుకొని ఎత్తు కెళ్ళినట్లు బాధితుడు పిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు.

# గుత్ప అలీ సాగర్ ఆయకట్టుకు నీళ్లందించి రైతులను ఆదుకోవాలి

## - ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య డిమాండ్

**సూర్య ఇందూర్**

గుత్ప అలీ సాగర్ ఆయకట్టు కింద రైతులు నాట్లు వేసుకున్న పొలాలకు నీళ్లు అందడం లేదు. గోదావరిపై నిర్మించిన ఈ రెండు పథకా లకు వర్షాకాలంలో ఇప్పుడు నీళ్లు ఇవ్వకపోతే మరెప్పుడు నీళ్లు ఇస్తారని అఖిల భారత రైతు కూలీ సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. పై నుంచి గోదావరి S R S P కి తగినంత వర దలు వస్తున్నాయి. అందువల్ల వెంటనే అధికారు లు గుత్ప, ఆలీ సాగర్ , ఆయకట్టుకు నీళ్ల అందించాలని వేల్పూర్ భూమయ్య అన్నారు. జూలై 31, 2025 న, అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ డివిజన్ కమిటీ సమావేశం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యా లయం ఎన్.ఆర్ భవన్, కోటగల్లి లో జరిగింది ఈ సమావేశానికి హాజరైన భూమయ్య మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలు చేపడుతున్నాయని ఎమ్మెస్పీ మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తీసుకురాలేకపోతు



న్నారని ఈ పార్లమెంటు సమావేశాలు కొనసాగు తున్నందున ఈ సమావేశంలోనైనా రైతు పంట లకు ఎంఎస్పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తీసు కురావాలని ఆయన అన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించు కోవాలని వ్యవ సాయ రంగంలో తెచ్చిన మూడు నల్ల చట్టాలను రైతాం గ ఉద్యమాల ఫలితంగా మోడీ ప్రభుత్వం మళ్లీ నూతన వ్యవసాయ మార్కెట్ విధానాల పేరుతో దొడ్డిదారున తీసుక వస్తు న్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను, అమలు చేయడం లేదని పూర్తిగా రుణమాఫీ చేయలేదని, రైతుబంధు , వెయ్యడంలో మీన మేషాలు లెక్కపె డుతున్నారని వరికి సన్న రకాలకు ఇస్తానన్న బోనస్ రబీపంటలకు ఇవ్వక చేతులెత్తేసారని భూమయ్య అన్నారు. తెలంగా ణలో సహకార రంగంలో ఉన్న ఏకైక చక్కెర ఫ్యాక్టరీ ఎన్డిఎస్ ఎఫ్ సారంగాపూర్ దానిని గత పాలకులు తప్పుడు విధానాలు, అధికారుల అవి నీతి, వల్ల ఈ ఫ్యాక్టరీ మూతపడింది. కావున రేవంత్ రెడ్డి ప్రభుత్వము వెంటనే NCSF ఫ్యాక్టరీని తెరిపిం చాలని భూమయ్య డిమాండ్ చేశారుఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలు విడనాలని వారన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి , నిజామా బాద్ డివిజన్ ఉపాధ్య క్షులు, బి. సాయిలు. కే గోపాల్, సహాయ కార్యదర్శి డి. బన్సీ, బి. దేవ స్వామి , డివిజన్ కోశాధికారి, బుచ్చన్న , డివిజన్ నాయకులు రాపాని గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# కథలో సత్యాన్ని ఆవిష్కరించిన. కవి ప్రేమ్ చంద్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**





తన కథల ద్వారా సత్యాన్ని ఆవిష్కరించిన యదార్థవాది, ప్రసిద్ధ కథా రచయిత ప్రేమ్ చంద్ అని, జాతీయ సాహిత్యంలో ఆయనది ప్రత్యేక స్థానం అని హిందీ విభాగాధిపతి డాక్టర్ జి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామా రెడ్డిలో హిందీ శాఖ ఆధ్వర్యంలో ప్రేమ్ చంద్ జయంతిని ఘనంగా నిర్వహి ంచారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.కిష్టయ్య మాట్లాడుతూ జాతీయవాదం పెంపొందించుటలో హిందూ ముస్లింల ఐక్యతను తీసుకురావటంలో గంగా– జమున తెహజీబ్ సంస్కృతిలో ప్రేమ్ చంద్ పాత్ర ఎనలేనిదని, తన రచనలలో 'గోదాన్' నవల బాగా ప్రసిద్ధి చెందినది అని, ప్రతి ఒక్కరూ తప్పకుండా జాతీయ భాష హిందీని నేర్చుకోవాలని , తద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయ ని విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలని సూచించా రు. ఇలాంటి కార్య క్రమాన్ని ఏర్పాటు చేసినందుకు హిందీ శాఖను అభినం దించారు. Fఅనం తరం ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వక్తృత్వ, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు j సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. విశ్వ ప్రసాద్,హిందీ అధ్యా పకులు డాక్టర్ బాలాజీ విద్యార్థి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పరిహారం పెంచాలి

**సూర్య- బాన్సువాడ రూరల్**



సహజ మర ణం, ప్రమాద వశాత్తు మరణి ంచిన భవన నిర్మాణ కార్మికు లకు పరిహారం పెంచాలని రాష్ట్ర బిల్డింగ్, అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యద ర్శి దుబాస్ రాములు డిమాండ్ చేశారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సహజ మరణానికి ప్రస్తుతం కార్మిక శాఖ నుంచి ఇస్తున్న లక్ష నుంచిమూడు లక్షల పెంచాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఇస్తున్న ఆరు లక్షల నుంచి 10లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రసూతి , కూతురు పెళ్లికి ఇస్తున్న రూ. 30 వేల నుంచి లక్షకు పెంచాలని అన్నారు. యూని యన్ ఆధ్వర్యంలో 7 సంవత్సరాల నుంచి వివిధ రూపాల్లో అనేక ఉద్య మాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు పరిహారం పెంచాలని ఆయన కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే పరిహా రం పెంపు కోసం భవన నిర్మాణ కార్మికులు ధర్నాలు, పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధుల ను భవన నిర్మాణ కార్మిక సంక్షేమం కోసం ఉపయోగించాలన్నారు. సమావే శంలో దర్శన్, జావీద్, నగేష్, అహ్మద్, ఎల్లయ్య, సాయిలు, రాజామణి పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు స్వచ్ఛంద పదవి విరమణ



**సూర్య రెంజల్**

స్వచ్ఛందంగా పదవి విరమణ పొందడం ఎంతో గొప్పపతనమని జిల్లా విద్య శాఖ అధికారి అశోక్ అన్నారు. గురువారం రెంజల్ మండలంలోని నీలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు ఇలైపు శంకర్ స్వచ్ఛందంగా పదవీ విరమణ పొందడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల ఆధ్వర్యంలో పూలమాల, శాలువలతో దంపతులను ఘనంగా సన్మానం చేపట్టారు. ఉపాధ్యాయ వృత్తిలో శంకర్ ఎంతోమంది విద్యార్థుల ను ఉన్నత శిఖరాలు అవరోధించేలా తీర్చిదిద్దారని, మంచికి మారుపేరుగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు,కోటగిరి ఎంఈవో శంకర్, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, కార్యదర్శి కిషోర్, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థిని విద్యార్థులు, కుటుంబీకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# లక్ష్మి కాలువ నీటిని వదలాలని బిజెపి డిమాండ్


**సూర్య బాల్కొండ / ముప్కాల్**



లక్ష్మి కాలువ నీటిని త్వర గా వదలాలని జిల్లా కిసా న్ మోర్చా కార్యవర్గ సభ్యు డు ముస్కు నర్సయ్య డిమాండ్ చేశారు. గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులకు ఎన్ని సార్లు చరవాణి ద్వారా అడిగినా సరైన సమాధానం చెప్పట్లేదన్నారు. జులై మాసం ఆరంభం అయి న ఇంత వరకు రైతులకు ఖరీఫ్ కు నీరందట్లేదన్నారు. ప్రభుత్వం పున రుజ్జీవనం అని గొప్పలు చెప్పడం కాదు రైతాంగానికీ అవ సరం అయిన సమయంలో ఆదుకుంటే బాగుంటదని ఆయన అభిప్రాయ పడ్డాడు. ముప్కా ల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ముత్తెన్న మాట్లాడుతూ ప్రభు త్వం లక్ష కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశామని అనడం కాదని పేద రైతులకు ఒక్కసారి అన్నా ఉపయోగ పడిందా అని ప్రశ్నించారు. రెండు రోజుల్లో లక్ష్మీ కాలువ నీరు విడుదల చేయకపోతే గ్రామాల వారీగా ధర్నా చేస్తామని హెచ్చరించారు.మండల అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ ఎగు వన వున్న ప్రాజెక్టు లు పూర్తిగా నిండుకున్నాయి.అధికారులు కావాలనే కాక తీయ కు లక్ష్మీ కి లింకు పెట్టి తమాషాలు చూస్తున్నారు.ఖరీఫ్ కు రైతంగం పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకుని త్వరితగతిన లక్ష్మి కాలువ కు నీరందించా లని కోరారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి అధ్యక్షులు గడ్డం సం తోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు జైడ్డి రవి, కార్యకర్తలు గోపీనాథ్, వెంకట్ నర్స య్య,మ్యాక నర్సయ్య, యూత్ ప్రెసిడెంట్ జావిద్ ,రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను చెల్లించాలి

**సూర్య రెంజల్**



మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లు లను చెల్లించాలని మం డల విద్యా శాఖ అధికారికి మధ్యన భోజన ఏజెన్సీ జిల్లా నిర్వాకురాలు చామంతుల లక్ష్మి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యా లయం ఎదుట నిరసన తెలిపి మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు పెండింగ్ ఉన్నటువంటి ఐదు నెలల బిల్లులను మరియు గుడ్ల బిల్లులను, పాఠశాలకు ఉచితంగా గ్యాస్ ను అందించాలని, 10000 రూపాయల వేతనాన్ని అందించాలని వినతి పత్రా న్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహక రాలు రాజమణి, సావిత్రి, స్వరూప, సుమేద, సోనీ, సౌందర్య, తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రం లోని బట్టు లక్ష్మీ కి లక్ష రూపాయలు మంజూరు కావడంతో సంతోషంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక చేయడం జరిగింది. ఈ సందర్భంగా బట్టు లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కి, నియోజవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మొయినుద్దీన్, కార్య దర్శి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఎలేటి రాములు, ప్రశాంత్ రెడ్డి, అబ్రా హార్, బాల్రాజ్, రవి, మల్ రెడ్డి, ప్రవీణ్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఎం సాయిలు భిక్కనూరుకు బదిలీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల స మాఖ్య అధ్యక్షురాలు సితారి లక్ష్మీ అధ్యక్షతన వివోఏల సమీక్ష సమా వేశం జరిగింది. ఇందులో చిన్న సంఘాల ప్రగతి, బ్యాంకులింకేజీ, స్త్రీనిధి, ఎంటర్ప్రైజ్లకు సభ్యుల చేర్పు, పెరటి కోళ్ల పెంపకం, గేదెల కొనుగోలు అంశాలపై చర్చించారు. అలాగే గత ఏడేళ్లుగా మండల అభి వృద్ధిలో విశేష సేవలందించిన ఏపిఎం రేంజర్ల సాయిలు గారు భిక్కనూ రుకు బదిలీ అయ్యారు. కొత్తగా బాణాల రాజిరెడ్డి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి పాల్గొనడం జరిగింది.

# మహిళను మోసంచేసిన వ్యక్తిని అరెస్టు చేయండి

## - దళిత సంఘాల డిమాండ్

**సూర్య- బాన్సువాడ రూరల్**



బీర్కూర్ కు చెందిన దళిత మహిళ,ఆమె కుటుంబ సభ్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని దళిత సంఘాల నాయకు లు గురువారం డీఎస్పీ విట్టల్ రెడ్డిని కలిసి విన్నవించారు. మహిళను పెళ్లి చేసుకొని అన్యా యం చేయడంతోపాటు దాడిచేసిన నర్ర సాయిలు, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళకు, ఆమె కొడుకుకు తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు, డివిజన్ మాల మహానాడు నాయకుడు బంగారు మైసయ్య, మల్లూరు సాయిలు, దేశాయిపేట ప్రశాంత్, బాల సాయిలు, మన్నే చిన్న సాయిలు, గున్న సాయిలు, బాలరాజ్, రఘు, భయ్యని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5న కామారెడ్డి మున్సిపల్ ఎదుట ధర్నా

**సూర్య రాజంపేట**



విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 5న కామారెడ్డి మున్సిపల్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్ పీసీ) నాయకులు కోరారు. గురువారం రాజం పేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో జరిగిన బయో సైన్స్ tc మీటింగ్ లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను మండల విద్యాశాఖ అధికారి పూర్ణచందర్ రావు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు డి. ఈశ్వర్ USPC జిల్లా నాయ కులు TSUTF జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా యూఎస్పీసీ రాష్ట్ర నాయకులు జిల్లా బాధ్యులు ఆకుల బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ఆధ్వ ర్యంలో ఆగస్టు 5న కామారెడ్డి జిల్లా మున్సిపల్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరా రు.ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభు త్వం వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, పదో న్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయా లన్నారు. పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాల ని, సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని, 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25 ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 13న ఛలో హైదరాబాద్

**- తరలిరావాలని బోధన్‌లో ప్రచారం...**

**సూర్య బోధన్**



బోధన్ మండల కేంద్రంలోని రాకా సిపేట్, బండా రుపల్లి గ్రామాలలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్లన్నీ తక్షణ మే పెంచాలని, నూతన పింఛన్‌లను మంజూరు చేయాలని కోరుతు ప్రచా రం నిర్వహించారు. చలో హైదరాబాద్ మహాగర్జన సభ విజయవ ంతానికి చేయూత పింఛన్‌దారులందని విహెచ్‌పిఎస్, ఎంఆర్‌పిఎస్ నాయ కులు ఏకం చేస్తున్నారు. ఈ సందర్బంగా విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షు రాలు సుజాత సూర్యవంశీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ. 6000, వృద్దులు వితంతువులు ఒంట రి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 రూపాయలుపెంచాలని, కండరాల క్షీణతవారికి రూ. 15000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోటానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృ త్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జన సభకు, ప్రతి గ్రామం నుండి తరలిరావాలని చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసీంగారి భూమయ్య మాదిగ, దగుల ప్రకాష్ రెడ్డి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-సబ్ యూనిట్ అధికారి గోవిందరెడ్డి**

**సూర్య,లింగంపేట్**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమ త్తంగా ఉండాలని సబ్ యూనిట్ అధికారి గోవిందరెడ్డి తాండ వాసులకు సూచిం చారు .ఆయన గురు వారం లింగంపేట మండలంలోని కొట్టాల గడ్డ తండాలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.జ్వరాలు,ఇతర సమస్యలున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందజేశారు.అనంతరం తండాలో ఇంటింటికి తిరిగి లార్వా జ్వరం సర్వే నిర్వహించారు.మురికి కాలువల లో,నీరు నిల్వ ఉన్న గుంతలలో,లార్వా నిర్మూలనకు టెమో ఫాస్, గృహాలల్లో దోమల నిర్మూలన కు పైరిత్రిం మందు పిచికారి చేశారు.తాండవ వాసులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకునే జాగ్రత్తలు గురించి ఆయన అవగాహన కల్పించి నీటి కుళాయిలు,కుండీలు,కూలర్లలో ఉన్న నిల్వ నీరును పారబోయించారు .ఎల్లారెడ్డి డివిజనల్ సిహెచ్ఓ ఠాగూర్,స్థానిక వైద్య సిబ్బంది యాదగిరి, భాగ్య,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయాలి

**- విద్యార్థి సంఘాల ధర్నా**


**సూర్య-బాన్సువాడ.**




బాన్సువాడ పట్టణ ంలో అనుమ తులు లేకుండా కొన సా గుతున్న శ్రీ చైత న్య పాఠశాలపై అధికా రులు చర్యలు తీసుకో వాలని విద్యార్థి సంఘా లు డిమాండ్ చేశాయి. గురువారం పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్బంగా పాఠశాల ఇంచార్జ్ ని ప్రశ్నించగా శ్రీచైతన్య పాఠశాల కాదని, కేవలం ట్యూషన్ సెంటర్ అని సమాధానం చెబుతున్నా రని మండిప డ్డారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా తరగతులు కొనసాగిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలలును తక్షణమే విద్యాశాఖ అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఒక సంవత్సర కాలం భవిష్యత్ వృధా అవుతుందన్నారు . ఇలాగే కొనసాగితే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాల యాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్ యూ (ఎస్) జిల్లా అధ్యక్షుడు బాల్ రాజ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు పుట్ట భాస్కర్, టీఎస్ పీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, సాయిబాబా, శివకుమార్, ఫాజిల్, అబ్దుల్ హకీమ్, ప్రశాంత్, నిఖిల్, మేఘనాత్, నవీన్, గణేష్, వేణు గౌడ్, రవీందర్ గౌడ్, మహేష్, జీవన్ లు పాల్గొన్నారు.

## రైతులకు సేవ చేయడం అదృష్టం

**సూర్య- బిక్కనూర్**



రైతులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య చెప్పారు. గురువారం స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాల యంలో సీఈవో గొల్ల నర్సింలు పదవీ విరమణ సందర్భంగా సొసైటీ పాలకవర్గ సభ్యులు ఆయనను శాలువా కప్పి మెమెం టు అందజేసి ఘనం గా సన్మానించారు. ఈసందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ నర్సింలు గత 36 సంవత్సరాలుగా సంఘంలో అంచేలం చెలుగా ఎదుగి సిఈవో గా విధులు నిర్వహించారని, ఆయన రైతులకు చేసిన సేవలు మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజి రెడ్డి, డైరెక్టర్లు పెద్ద బచ్చగారి మహిపాల్ రెడ్డి, బచ్చగారి నర్సింలు, మానుకొండ పోచయ్య, మద్దూరి నర్సింలు,ఉప్పరి సాయిలు, అంబళ్ల మల్లేశం, జేపీ వెంకటి గౌడ్, దప్పు జ్యోతి, ఎండీ సాజిద్, అంధే జయమ్మ, కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ సునీత, మండల పరిధిలోని సింగిల్ విండోస్ సొసైటీ సంఘ కార్యదర్శులు శ్రీనివాస్, శంకర్, రమేష్, మహేశ్వరి, శ్రీనివాస్, మెహన్ గౌడ్, సిబ్బంది రవికిరణ్, స్వామి, రైతులు పాల్గొన్నారు.

## పార్టీని లాగద్దు వ్యక్తిగతంగా చూసుకోండి

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలో గత రెం డు రోజుల నుంచి సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న నాయకుడు సం తోష్, కొమ్ముల శ్రీనివాస్ ల పంచాయతి వ్యక్తిగతంగానే ఉండాలి తప్ప పార్టీలపరంగా ఉండకూడదనీ కాంగ్రెస్ నాయకులు ఏలేటి రాములు అన్నారు. పార్టీని, మా నాయకుడు సునీల్ రెడ్డిని దూషించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్రార్, ప్రశాంత్ రెడ్డి, సుభాష్, మల్ల రెడ్డి, రవి పాల్గొన్నారు.

## ఏపీఎం బదిలీ..ఘనంగా వీడ్కోలు

**సూర్య మాక్లూర్**




మాక్లూర్ మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎంగా విధులు నిర్వహి స్తున్న అనిల్ కుమార్ బదిలీ అవ్వడం జరిగింది.వారి స్థానంలో నూతన ఏపీఎంగా ఉమ కిరణ్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఏపీఎం అనిల్ కుమార్ ను ఘనంగా సన్మానించి,వీడ్కోలు కలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మానంద రెడ్డి,మండల విద్యాధికారి సత్యనారాయణ,నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటే శ్వర్ రావు,ఇండియన్ బ్యాంక్ మేనేజర్,మండల సమాఖ్య ప్రతినిధులు, సీసీలు,వివోఏలు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో బిజెపి సమావేశాలు

**సూర్య- నవీపేట్**



భారతీయ జనతా పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో కార్య కర్తలు విస్తృ తంగా పని చేయాలని మం డల బిజెపి అధ్యక్షులు ద్యాగ సరీన్ గురు వారం పిలుపుని చ్చారు. మండల కేంద్రంతో పాటు నాళేశ్వర్, బినోల, లింగాపూర్, నిజాంపూర్, జన్నేపల్లి, అబ్బాపూర్ (ఎం), మోకన్ పల్లి, పోతంగల్ గ్రామాల లో శక్తి కేంద్ర పరిధి లో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, సీనియర్ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. బూత్ స్థాయి కమిటీలు మరియు స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించే విధంగా గ్రామస్థాయిలో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు కలిసికట్టుగా పనిచేసి భాజపా అభ్యర్థులను గెలిపిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, భూషణ్, బీజేవైఎం మండల అధ్యక్షు లు రాజశేఖర్, ఆనంద్, రాధ, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, నాగభూషణం, గంగాధర్, జనార్ధన్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాలీ ఆటోలో నుండి పడి బాలుడి మృతి

**సూర్య మాక్లూర్**


ప్రయాణిస్తున్న ట్రాలీ ఆటోలో నుంచి పడి బాలుడు మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన కథనం ప్రకారం మం డలంలోని అడవి మామిడిపల్లి గ్రామ శివారులో నెహ్రూనగర్ గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం అతని భార్య ఫౌజియా ఆర్మూర్ లో గల చుట్టాల ఇంటికి ట్రాలీ ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో ఆటో వెనకాల కూర్చున్న షేక్ ఇబ్రహీం చిన్న కుమారుడు షేక్ పహద్ (07) అకస్మాత్తుగా ఆటోలో నుండి క్రిందపడగా తలకు బలమైన గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించడం జరిగింది.తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు

## - యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి,మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య ఇందూర్**

జిల్లా ప్రజల 30 సంవత్సరాల కలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లా విద్యార్థుల కొరకు ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసినందుకు కాంగ్రెస్ భవన్ వద్ద జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విపుల్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిజేస్తూ అదేవిధంగా ఇందుకు పూర్తిగా కృషి చేసిన మహేష్ కుమార్ గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ MLC బాధ్యతలు స్వీకరించిన రోజున,మండలిలో ప్రసంగించిన రోజున కూడా నిజామాబాద్ జిల్లాకు కచ్చితంగా ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఆయన అనునిత్యం అదే ప్రాతినిధ్యంగా చేసుకొని జిల్లాకు ఇంజనీరింగ్



కళాశాల మంజూరు అయ్యే విధంగా కృషి చేశారని,మహేష్ కుమార్ గౌడ్ కృషి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని,అదేవిధంగా బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల కొరకు ఎంతో కృషి చేశారనీ వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు విపుల్ గౌడ్ తెలపడం జరిగింది. నిజామాబాద్,ఆదిలాబాద్, నిర్మల్,కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన విద్యార్థులు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యా కొరకు దూరప్రాంతాలకు వెళ్ళేవారని,కానీ వారందరికీ అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాలోనే ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసి ఎంతో మంది విద్యార్థుల కలలను నెరవేర్చిందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుంది అనడానికి ఇది నిదర్శనం అన్నారు.గత ప్రభుత్వాలు విద్యార్థుల బలిదానాలు కోరుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విద్యార్థుల భవిష్యత్తు కోరుకుని వారికి కావాల్సిన కళాశాలను అందిస్తుంది అని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు అనేది ఎన్నో సంవత్సరాల కల అని దానిని నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి మరొక్క సారి కృతజ్ఞతలు తెలిపారు.

## ఐదవ టౌన్ ను సందర్శించిన ఎసిపి రాజా వెంకటరెడ్డి

**సూర్య ఇందూర్**



నగరంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ ను నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. గురువారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసీ పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను పట్టణాలలో ఉన్న వార్డులను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాల న్నారు. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.

## చైతన్య పాఠశాలను సీజ్ చేసిన ఎంఈఓ

**సూర్య-బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు గురువారం సీజ్ చేశారు. అనుమతి లేకుండా పాఠశాల నడపడం, నోటీసులు జారీ చేసిన స్పందించకపోవడంతో పాఠశాలను సీజ్ చేశారు. బాన్సు వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,జిల్లావిద్యా శాఖాధికారి, ఆదేశాలమేరకు రెవె న్యూ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది పోలీసుసిబ్బంది సమక్షంలో మూసి వేయడం (సీజ్) జరిగింది, ఈ విద్యా సంవత్సరానికి అనుమతి లేనందున పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ తీసుకోకూడదు ఎంఈఓ నాగేశ్వరావు తెలిపారు.

## క్షేత్రస్థాయిలో వరి పంటల పరిశీలన

**సూర్య- నవీపేట్**



మండలంలో గల జన్నేపల్లి శివారు క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ రైతులతో కలిసి వరి పంటలను గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడు తూ. వరిలో ఉల్లికోడు ను కలుగజేసే గాల్ మిడ్జ్ కీటక ఉధృతిని గమనించడం జరిగిందని. దాని లక్షణాల గురించి వివరిస్తూ గ్రుడ్డు నుండి బయటకు వచ్చిన వెంటనే గొంగళి పురుగు కాండంలోనికి చోచ్చుకుపోయి అంకురం వద్ద వృద్ధి చెందుతుందని. ఈ గొంగళి పురుగు సోకిన అంకురం ఆకుగా అభివృద్ధి చెందక ఉల్లికాడము మాదిరి పొడవుగా గొట్టం మాదిరిగా మార్పు చెంది బయటకు వస్తుందని ఈ గొట్టం చివర చిన్న ఆకు ఉంటుంది దీనినే సిల్వర్ షూట్ అని అంటారని తెలిపారు. ఈ పురుగు పైరు లేత దశలో ఆశించినట్లయితే పురుగు సోకిన దుబ్బుల నుండి ఎక్కువ పిలకలు వస్తాయని. పిలకల నుండి కంకులు ఏర్పడకుండా చేస్తుం దని. ఈ పురుగు నారుమడి నుండి పిలక దశ వరకు పంటను ఆశించి నష్టపరుస్తుందని. పిలక దశ దాటిన తర్వాత ఈ పురుగు పైరును ఆశించ దని అన్నారు. ఈ పురుగు తాకిడి ఆలస్యంగా నాటిన వరిపైరులో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పురుగు నివారణకు 5% ఈసీ 400 ఎంఎల్/ఏసి పిచికారి చేసుకున్నట్లయితే సమర్థవంతంగా ఉల్లికోడు కలుగజేసే కీటకాన్ని నివారించవచ్చని రైతులకు తెలపడం జరిగిందన్నారు. ఆయనతోపాటు రైతులు సంజీవరావు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ ఏపిఎంగా బాధ్యతలు చేపట్టిన శిరీష

**సూర్య,బీర్కూర్.**



బీర్కూరు మండల కేంద్రానికి ఐకెపి ఎపిఎంగా శుక్రవారం రోజు శిరీష బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పని చేసినటువంటి గంగాధర్ యాదవ్ మొస్ర మండలానికి బదిలీ కావడంతో పిట్లం మండలంలో విధులు నిర్వహించిన ఆమె బీర్కూర్ మండలానికి బదిలీపై వచ్చారు. బదిలీపై వెళ్లినటువంటి గంగాధర్ యాదవ్ కు సిబ్బంది శాలువాతో సన్మానించి వీడ్కోలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసిలు మహేంద,ర్ నాగలక్ష్మి ఉన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై పోచారం సమీక్ష

**సూర్య -బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని పారిశుద్ధ్య నిర్వహణపై మున్సిపల్ అధికారులతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు,వార్డు అధికారులతో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. వార్డులలో డ్రైనేజీ వ్యవస్థను క్రమం తప్పకుండా శుభ్రపరచాలన్నారు.మురికి, వ్యర్థాలు పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. డ్రైనేజీల్లో అడ్డంకు లేకపోతే అధిక వర్షపాతం ద్వారా వచ్చే నీరు సాఫీగా ప్రవహిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకొనే వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, ఎజాస్, పిట్ల శ్రీధర్, యండి. దావూద్, బోడ భాస్కర్ వార్డు అధికారులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**సూర్య మాక్లూర్**



మండలంలోని చిక్లీ గ్రామం లో కెనరా బ్యాంకు జన్నెపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు.ఈ సందర్భ ంగా జనరల్ మేనేజర్ కళ్యాణ్ ముఖర్జీ మాట్లాడుతూ..ఆర్థిక నిర్ణయాలను సమర్థవంతంగా తీసు కొని ఆర్థిక సంక్షేమాన్ని సాధించటమే ఆర్థిక అక్షరాస్యత అన్నారు.మన సంపాదనలో కొంత మొత్తాన్ని పిల్లల భవిష్యత్ కోసం బ్యాంకులలో పొదుపు చేయాలని సూచించారు.బ్యాంకులలో పొదుపు ఖాతాను సక్రమంగా వాడిన ట్లయితే బ్యాంకు నుంచి మనం సూక్ష్మ రుణాలను పొంది కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవచ్చని సూచించారు.కేంద్ర పథకాలైన పీఎం ఎస్బీవై,పీఎంజేజేబీవై,అటల్ పెన్షన్ యోజన,సుకన్య సమృద్ధి యోజన, పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటిపిలను ఎవరితో చెప్పకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వినోద్ బాబు, జన్నెపల్లి శాఖ మేనేజర్ మధు, పాంగ్ర బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్,అరవింద్,చంద్రశేఖర్,బ్యాంకు మిత్రులు నవీన్, మల్లేష్,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మొరం టిప్పర్ పట్టి వేత

**సూర్య - మోపాల్**

అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. బుధవారం రాత్రి మోపాల్ మీదుగా వెళ్తుండగా టిప్పర్ ను పట్టుకొని యజమాని అశోక్ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## ఏపీఎంకు ఘనంగా సన్మానం

**సూర్య- నవీపేట్**



మండలంలో 10 సంవత్సరాలకు పైగా ఏపిఎంగా విధులు నిర్వహించి ఆర్మూర్ కు బదిలీపై వెళ్లిన భూమేశ్వర్ గౌడ్ ను ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య ఆధ్వర్యంలో గురువారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మండల సమైక్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉన్నతాధికారుల, ప్రజల మన్ననలు పొంది. ఎన్నో ప్రశంస పత్రాలు, అవార్డులు అందుకొని ఉత్తమ సేవలు అందించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా భూమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సహజమేనని ఆయన అన్నారు. 10 సంవత్సరాలు విధి నిర్వహణలో మండల ప్రజలు, ఐకెపి సిబ్బంది, ఉద్యోగుల నుండి పూర్తి సహకారం తనకు లభించిందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు శ్రీనివాస్, దేవిదాస్, పవన్, ప్రవీణ, సువర్ణ మండల సమైక్య ఒబిలు మరియు వివిధ గ్రామ సంఘాల వివోలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య: బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని 13వ వార్డు టీచర్స్ కాలనీలో గురువారం గృహ నిర్మాణ పథకం ద్వారా పలువురు పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎండి గౌస్ పాషా తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రత్యేక కృషితో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం జరుగుతుందని, రేవంత్ రెడ్డి సర్కార్ అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు ఫిరాయింపుల పై బి ఆర్ ఎస్ నిజస్వరూపం బయటపడింది

**- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సుప్రీంకోర్టు తీర్పు ఫిరాయింపులపై BRS నిజ స్వరూపం బయటపెట్టింది షబ్బీర్ అలీ అధికార కాంగ్రెస్‌కు విధేయత చూపిన 10 మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మరియు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (SC, ST, BC & మైనారిటీస్ వెల్ఫేర్) మహ్మద్ అలీ షబ్బీర్ స్వాగతించారు. గురువారం రోజున స్పీకర్, రాజ్యాంగ అధికారాన్ని స్పష్టంగా నిరూపించడమేనని మరియు BRS ఒకప్పుడు దోపిడీ చేసిన అధికారాలను ఇప్పుడు ప్రశ్నిస్తున్న దాని ముఖంపై చెంప దెబ్బ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ఈ తీర్పు మేము ఊహించిందే సుప్రీంకోర్టు స్పీకర్ అధికారాలను స్పష్టంగా సమర్థించింది, అసెంబ్లీ మరియు న్యాయవ్యవస్థ రెండూ వాటి స్వంత అధికార పరిధి కలిగిన స్వతంత్ర సంస్థలు అని పేర్కొంది. స్పీకర్ పాత్రను అణగదొక్కడానికి ప్రయత్నించిన K.T. రామారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. BRS ద్వంద్వ ప్రమాణాలు మరియు రాజకీయ అవకాశవాదాన్ని ఆయన ఆరోపించారు. తన పాలనలో సామూహిక ఫిరాయింపులను రూపొందించి, పదే పదే ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని విస్మరించిన BRS, ఇప్పుడు తన సొంత రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి రాజ్యాంగ నిబంధనల వెనుక దాక్కునేందుకు ప్రయత్నం చేదం విద్దూరం" అని ఆయన అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తెలంగాణలో రాజకీయ ఫిరాయింపుల సంస్కృతిని ప్రోత్సహించారని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. "దేశంలో మరే ఇతర నాయకు డు కేసీఆర్ లాగా ఫిరాయింపుల నిరో ధక చట్టాన్ని క్రమపద్ధతిలో బలహీన పరచలేదు. గత 10 సంవత్సరాలుగా, చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోకు ండా కనీసం 43 మంది ఎన్నికైన ప్రతి నిధుల ఫిరాయింపులకు ఆయన దోహదపడ్డారు అని అన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని కాంగ్రెస్ ఎమ్మెల్సీల ఫిరాయింపు కారణంగా నేను శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడిగా నా పదవిని కోల్పోయాను" అని ఆయన అన్నారు. నిర్దిష్ట ఉదాహరణలను ఉటంకిస్తూ, తెలంగాణ ఏర్పడిన రోజు జూన్ 2, 2014న, ఇద్దరు BSP ఎమ్మె ల్యేలు – ఇంద్రకరణ్ రెడ్డి మరియు కోనేరు కోనప్ప – BRSలో చేరినప్పుడు ఫిరాయింపుల ఆచారం ప్రారంభమైందని ఆయన గుర్తు చేసు కున్నారు. తరువాత, టిడిపి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన పార్టీకి రాజీనామా చేయకుండా మంత్రిగా నియమితులయ్యారు, టిడిపి ఎమ్మెల్యేగా ఉంటూ 14 నెలలకు పైగా ఆ పదవి లో కొనసాగారు, ఇది రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘన. కాద కెసిఆర్ మొదటి పదవీకాలంలో (2014–2018) 4 మంది ఎంపీలు, 25 మంది ఎమ్మెల్యేలు మరియు 18 మంది ఎమ్మెల్సీల ఫిరాయింపును బిఆర్ఎస్ నిర్వహించింది. రెండవ పదవీకాలంలో (2018–2023) 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మరియు 2 టిడిపి ఎమ్మె



ల్యేలు అధికార పార్టీలోకి ఫిరాయించారు. "ఇవి ఒకేసారి జరిగిన సంఘటనలు కావు. అవి రెండు పదవీకాలాలలో రెండేళ్ల వ్యవధిలో జరిగాయి. ఫిరాయింపులను చట్టబద్ధం చేయడానికి మరియు ఉప ఎన్నికలను నివారించడానికి కెసిఆర్ స్పీకర్ కార్యాలయాన్ని ఉపయోగించారు" అని ఆయన ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగంలో ఇప్పటికే ఉన్న దానిని కోర్టు మరింత బలోపేతం చేసింది – అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం స్పీకర్‌కు ఉంది."స్పీకర్ అధికారాలను కోర్టు తగ్గించలేదని, కాలపరిమితితో కూడిన పద్ధతిలో త్వరిత చర్య తీసుకోవాలని ఆదేశించిందని ఆయన నొక్కి చెప్పారు. సందేశం స్పష్టంగా ఉంది: రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకూడదు లేదా స్తంభింపజేయకూడదు" అని ఆయన అన్నారు. స్పీకర్ అధికారాన్ని అప్రతిష్టపాలు చేయడానికి BRS చేసిన ప్రయత్నం తిప్పికొట్టిందని షబ్బీర్ అలీ అన్నారు. ఈ తీర్పు BRS యొక్క కపటత్వాన్ని బహిర్గతం చేయడమే కాకుండా రాజ్యాంగ ప్రక్రియలపై ప్రజల విశ్వాసాన్ని కూడా పునరుద్ధరించింది. ఒకప్పుడు ఫిరాయింపులను చట్టబద్ధం చేయడానికి స్పీకర్ కార్యాలయాన్ని ఉపయోగించిన కేసీఆర్ ఇప్పుడు అదే సంస్థను ప్రశ్నిస్తున్నారు. ఆ వైరుధ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది" అని ఆయన అన్నారు.

## బాధితులను ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ బొంపల్లి గాంధారి మండలం చిన్న సంగెం గ్రామాలకు చెందిన ఇద్దరిని అనారోగ్యంతో ఆసుపత్రి బావున్నారా అన్న విషయం తెలుసు కొని బి ఆర్ ఎస్ నాయకులు పరామర్శించారు సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన ఇదిలాయ భాస్కర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సమాచారం తెలుసుకొని కామారెడ్డి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుని సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గాంధారి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కలిసి కోరారు అలాగే గాంధారి మండలం చిన్న సంగం గ్రామానికి చెందిన భాస్కరరావు గుండెపోటు రావడంతో ఆసుపత్రిలో చేర్పించారు ఆయనను కూడా పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు వైద్యానికి ఖర్చులు అయితే నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత ద్వారా సీఎంఆర్ కింద ఆర్థిక సాయం అందజేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు వీరి వెంట ప్రముఖ వైద్యుడు లింబాద్రి బొంపల్లి దేవి సతీష్ శ్రీనివాస్ కిషన్ రావు తదితరులు ఉన్నారు.

## జగన్నాథా చారి సేవలు

**- ఉద్యోగులకు మార్గదర్శకం**

**సూర్య, నిజామాబాద్**



తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చ డంలో అంకిత భావంతో పనిచేసిన డాక్టర్ వేల్పూరి జగన్నాథ చారి సేవలు ఇతర ఉద్యోగులకు మార్గద ర్శకమని నూతన ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు . గురువారం నిజామాబాదు పట్టణం లోని మున్నూరు కాపు సంఘ భవనంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ , నిజామాబాద్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన డాక్టర్ వేల్పూర్ జగన్నాథ చారి పదవీ విరమణ సన్మాన కార్యక్ర మం జరిగింది. ఈ సభలో నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారా యణ హాజరై డాక్టర్ జగన్నాథ చారిని ఘనంగా సన్మానించారు. ఆయన సేవలు పశుసంవర్ధక శాఖకు గుర్తుండుకో తగినవని అన్నారు. పశుసం వర్ధక శాఖలో సుదీర్ఘకాలం పనిచేసిన డాక్టర్ జగన్నాథ చారి ఎంతో మందికి మార్గదర్శకుడని, తన విధిని బాధ్యతతో చేయడం ఆయన నైజం అని ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, పశువైద్యాధికారుల సంఘం, ఉద్యోగుల సంఘం సంఘంలకు చెందిన పలువురు ఉన్నతాధికా రులు అధికారులు ,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఐకేపీ ఏపీఎం గంగారెడ్డి కి

# ఘనంగా సన్మాన కార్యక్రమం

**- ఐకేపీ గంగారెడ్డి సేవలు ఆదర్శ ప్రాయం**

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలో ఐకెపి ఏపీఎంగా కుంట రంగారెడ్డి అందించిన సేవలు ఆదర్శ ప్రాయంగా నిలిచిపోతాయని ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కమ్మర్ పల్లి నుంచి బదిలీపై ఏర్గట్ల మండలానికి వెళ్తున్న ఐకెపి ఎపిఎం కుంట గంగారెడ్డికి ఆత్మీయ సన్మాన సభను స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కమల అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో రాజ శ్రీనివాస్, ఎంఈఓ ఆంధ్రయ్యలు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కమ్మర్ పల్లి మండలానికి కుంట గంగారెడ్డి ఏపీఎంగా అరుదైన సేవలు అందించాలని కొనియాడారు. మండలాన్ని రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం, రెండవ స్థానంలో నిలవడంతోపాటు జిల్లా స్థాయిలో పది వరకు అవార్డులు పొందడం చిరస్మరణీయమని అన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని విధి నిర్వహణ చేసేవారని ఎంతో సౌమ్యంగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించారని కొనియాడారు. మహిళా సంఘాలకు అందించిన సేవలు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. పే స్కేలు, వివోఏ లా వేతనాల పెంపు లో రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్లను చేరవేయడంలో ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా స్థానిక ఏపిఎం కుంట గంగారెడ్డి కీలకపాత్ర పోషించడం అన్నారు. అనంతరం సిబ్బంది, మహిళలు రజనాలతో సత్కరించి భారీ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి సొసైటీ చైర్మన్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, నూతన ఏపీఎం కిరణ్ కుమార్, సీసీలు కుంట శ్రీనివాస్, పదం శ్రీనివాస్, నవీన్, భాగ్యలక్ష్మి, వీర్య, అలేఖ్య, సిబ్బంది, అధ్యక్షురాలు కమల మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎటు తేలని పంచాయతీ ......

**- పోలీసుల రంగ ప్రవేశం**

**- చర్చలకు సిద్ధమన్న నాయకులు అరెస్ట్**

**సూర్య, బాల్కొండ/ముప్కాల్**



గత వారం రోజులుగా ముప్కాల్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు సంతోష్ కుమార్ మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ పై స్పెషల్ మీడియా లో ఆరోపణలు చేయడం పట్ల బుధవారం ఒకరి మీద ఒకరు సవాలు విసురుకొని గ్రామపంచాయతీ వద్ద గురువారం చర్చలకు వస్తున్నానని వివేకుల సమావేశాలు పెట్టి మరి చెప్పిన నాయకులు గురువారం పోలీసులు రంగ ప్రవేశం చేసి శాంతి భద్రత కారణాల దృష్ట్యా బిజెపి నాయకుడు సంతోష్ ను పోలీసులు ఉదయమే గృహనిర్బంధం చేశారు అదేవిధంగా మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాసును గ్రామపంచాయతీ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకునే సమయంలో కొద్దిసేపు సీఐ శ్రీధర్ రెడ్డి తో కాంగ్రెస్ నాయకులు వాగ్వివాదం జరిగింది .అయినప్పటికీ కొమ్ముల శ్రీను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఏది ఏమైనా సవాలు ప్రతి సవాలు విసురుకున్న నాయకులు పోలీసుల గ్రామపంచాయతీ పరిసరాల్లోకి రాకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. అనంతరం పోలీసులు వారిని విడుదల చేశారు. మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ తాను అన్ని విషయాలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని దీన్ని పోలీసు వాళ్ళు అడ్డుకోవడం సరికాదన్నారు. అదేవిధంగా నాయకుడు సంతోష్ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను నొక్కి వేయడం అధికార పార్టీకి చెల్లుతుందని ఆయన విమర్శించారు ఇప్పటికైనా సరే అన్ని ఆధారాలు ఉన్నాయని అధికారుల సమక్షంలో తాను చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని అయినప్పటికీ తనను పోలీసులు గృహనిర్బంధం చేయడం సరి అయింది కాదని వారు అన్నారు.

## భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**- సబ్ కలెక్టర్ కిరణ్మయి**



**సూర్య- నసురుల్లాబాద్**

భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. గురువారం నస్రుల్లాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లపై ఎంపీడీవో, డీఎల్పిఒ, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై నిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో మహిళ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

## - టీపీసీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

టిపిసిసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావు కామారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ పాల్గొని క్షేత్రస్థాయిలో మహిళలను పార్టీలో పని చేసే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మొదటిగా కామారెడ్డి, కమాన్ జంక్షన్ దగ్గర జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుహరిపించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా




అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ జరిగింది. దీనిలో బ్లాక్, బూత్, మండల్, గ్రామ కమిటీలకు నియామక పత్రం ఇవ్వడంతో పాటు గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని మరియు బూత్ లెవెల్ పటిష్టం చేయడానికి దిశా నిర్దేశించడం జరిగింది. చివరిగా మన రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమం 4వ వార్డ్, హరిజనవాడ, సురేష్ హెూటల్ దగ్గర సరిత ఇంటి వద్ద భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లాకి సంభందించి ఇంచార్జీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మమ్మతో పాటు జిల్లా మహిళ కాంగ్రెస్ నేతలు Amc అధ్యక్షురాలు లక్ష్మి, స్వప్న,రేఖ,ch.అరుణ, వసుందర, కవిత, అంజలి, సంతోషి,సదానంద,,మహిళా అధ్యక్షురాలు, బూత్, మండల్,గ్రామ, పట్టణ కాంగ్రెస్ పార్టీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్దలు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి కామారెడ్డి జిల్లా లో ఉన్న ఎమ్మెల్యే లందరికీ ఈ సందర్భంగా పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులతో రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే మదన్మోహన్


**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని ఇందిరమ్మ పథ కాన్ని వేగవం తంగా చేయాలని. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశించారు. గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల అమలు, గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు మిషన్ భగీరథ పనుల, పురోగతి తదితర అంశాలపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగిన సహించేది లేదని వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాలకు నీటి సరఫరా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో పార్థ సింహారెడ్డి, డిపిఓ, డి ఎల్ పి ఓ, ఆయా శాఖల డి ఈ లు, వివిధ శాఖల అధికారులు 8 మండలాల ఎంపీడీవోలు, ఎంపీ ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా, నాగం గోపికృష్ణ, చింతల శంకర్ నేత, ఆశ మొల్ల సాయిబాబా, నాగం శ్రీనివాస్ , మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీట

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీట వేస్తుందని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్ చెప్పారు. గురువారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శ్రీరామ్ వెంకటేష్ చేస్తున్న కృషి అభినందనీయమని, భవిష్యత్తులో శ్రీరామ్ వెంకటేష్ మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బాల్యాల రేఖ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తాటిపాముల విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయ పడుత

### - పదవి విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోళ్ళు కార్యాక్రమం లో కమిషనర్:

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**




పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం పదవి విరమణ వీరు కూడా కార్యక్రమం నిర్వహించారు. పదవి విరమన పొందిన వారందరినీ శాలువలతో సత్కరించి" లిపదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు (జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటిరిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్పవిషయమని ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుం దని, మీరు డిపార్టుమెంటలు చేసిన సేవలు ఎంతో ఘననీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహయపడుతామని, మీరు మరియు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. నిజామాబాద్ పోలీస్ శాఖలో జులై 31న "పదవి విరమణ" పొందినవారు సి. హెచ్. మురళిధర్ రాజు, ఎ.ఎస్.ఐ, వేల్పూర్ పోలీస్ స్టేషన్ గారు పోలీస్ శాఖలో (35 ) సం౹౹ ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ" పొందినారు. 2.. నర్సింలు, ఎ.ఆర్.ఎస్.ఐ, పోలీస్ హెడ్ క్వార్టర్స్, నిజామాబాద్ గారు పోలీస్ శాఖలో (41) సం౹౹ ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ " పొందినారు. 3. ఎస్. సత్యనారాయణ గౌడ్, ఎ.ఆర్.ఎస్.ఐ,పోలీస్ హెడ్ క్వార్టర్స్, నిజామాబాద్ గారు పోలీస్ శాఖలో ( 35 )



సం౹౹ ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ " పొందినారులి. ఈ వీడ్కోలు సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,తిరుపతి, సతీష్, కుటుంబ సభ్యులతో సహా పాల్గొన్నారు.

## భవిత సెంటర్ లో ఫిజియోతెరపి క్యాంపు..!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి భవిత సెంటర్ లో గురువారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. ఫిజియోథెరపీ క్యాంపు కు 7గురు పిల్లలకు ఫిజియోథెరపీ సేవలను అందించారు భవిత సెంటర్లో నిర్వహిస్తున్న ఫిజియోథెరపిస్ట్ దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఒక్క సంవత్సరం నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలకు పెద్దలకు ప్రతి సోమవారం మరియు గురువారం ఉచిత ఫిజియోథెరపీ షాంపును భవిత సెంటర్లో నిర్వహిస్తారని తెలిపారు సమగ్ర శిక్ష కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. 7 మంది శారీరక దివ్యాంగులకు ఫిజియోథెరపీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ . ఐ ఈ అర్ పి , దయా గారి వెంకటేశం సి జి వి శ్రీమతి పద్మ మరియు దివ్యంగా పిల్లలు పాల్గొన్నారు.

## ఆధునిక బోధన పద్ధతులు ఉపయోగించి విద్యా బోధన చేయాలి

### -కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి

**సూర్యలింగంపేట్**



విద్యార్థులకు ఆధునిక బోధన పద్ధతులు ఉపయోగించి విద్యా బోధన చేయాలనికాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి ఉపాధ్యాయు లకు సూచించారు. లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో గణిత సామర్థ్యాలను పెంపొందించే విధంగా బోధన చేయాలన్నారు. బోధనలో ఐఎఫ్పి ప్యానెల్ ఉపయోగించడంతో విద్యార్థుల్లో అభ్యసన ఆసక్తి కలుగుతుందన్నారు. విద్యార్థుల ప్రగతిని తెలియజేస్తూ వారి బోధన పద్ధతులు చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్,రవికుమార్, సరస్వతి, నటరాజు, శైలజ,సాయిలు,వేణు కుమార్, నర్సింలు,నవీన్,సిఆర్పి సత్యనారాయణ, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ..

### - ఇందిరమ్మ ఇల్లు పర్యవేక్షణ..

**సూర్య (బీబీపేట)**



మండలం లో గురువారం నాడు పాలు గ్రామాలలో మల్కాపూర్, తుజాల్ పూర్, షేర్ బీబీపేట్ గ్రామంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డు ఇవ్వడం చాలా బాగుంది అన్నారు. కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడం మంచిగా ఉందన్నారు. పేదింటికల కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు లను నాయకులు పర్యవేక్షించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుతారి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమా గౌడ్, మండల యువజన అధ్యక్షులు మల్లు గారి మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు నరసింహారెడ్డి, పరశు రాములు, నాగరాజు గౌడ్, రాకేష్ రెడ్డి, పుట్ట మల్లేష్, నారాయణ రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమల్లారెడ్డి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యేకాటిపల్లివెంకటరమణారెడ్డి

**సూర్య రాజంపేట**



కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలను MLA కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం ప్రార్థన సమయానికి విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతం, వసతుల కల్పనలపై ప్రధానోపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల సమయానికి విధులకు హాజరు విషయంపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం తీరుపై వివరాలు తెలుసుకొని, మౌలిక వసతుల కల్పించాలన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

### - వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిష్టయ్య

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కామారెడ్డిలో ఇంగ్లీషు లెక్చరర్ గా పనిచేసి గురువారం పదవి విరమణ పొందిన అధ్యాపకులు ఖదీర్ ఉనిషాను ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా పనిచేసి పదవి విరమణ పొందిన ఉపన్యాసకురాలు మేడం ఖదీర్ఉన్నిస అందించిన సేవలు అపారమని వారి శిష్యరికంలో ఎంతో మంది విద్యార్థులు సమాజంలో గౌరవనీయ స్థానాలలో ఉన్నారని తెలిపారు. బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని వారితో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాశాల సిబ్బంది మేడం ఖదీర్ఉన్నిసను ఘనంగా సన్మానించారు.

# లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం....

## - తుర్క కాశాల ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తా - ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ హామీ

## - స్టోన్ కటింగ్ మిషన్ల పంపిణీ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

బండలు కొట్టుకుని దుర్భర జీవితాలను అనుభవిస్తున్న తుర్క కాశాలను లక్షాధికారులుగా చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ తెలిపారు. హైదరాబాద్ అబిడ్స్ లోని సియాసత్ ఆడిటోరియం లో ఎమ్మెల్సీ అధ్యక్షతన తురక కాశాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న తుర్క కాశల జీవన స్థితిగతులు తెలుసుకునేందుకు గత కొన్ని రోజులుగా తమ ప్రత్యేక బృందం ద్వారా రాష్ట్రం అంతటా వివరాలు సేకరించామన్నారు. రాష్ట్రంలోని 25 జిల్లాల్లో తుర్క కాశాలు ఉన్నారని, వారిలో 95 శాతం పేదరికంలోనే మగ్గుతున్నట్లు బృందం ద్వారం తెలుసుకున్నట్లు వెల్లడించారు. కొందరు కాళ్లు, చేతులు, కండ్లు పోగొట్టుకుని అంగవైకల్యంతో బాధపడుతున్నారని వారి పరిస్థితులను గమనించానని చెప్పారు.



మరికొందరు ప్రాణాలు కోల్పోగా ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డ పరిస్థితులు తనను బాధించాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్సీ అయిన నాడే పేద కుటుంబాల్లో లక్ష మందిని లక్షాధికారులు చేద్దామని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. రాజీవ్ యువవికాస్ ద్వారా ఎక్కువ మందికి లబ్ధిని చేకూరేలా ప్రయత్నం చేస్తానన్నారు. కుల వృత్తినే నమ్ముకుని బతుకున్న వారి వివరాలు తీసుకుని మొదటి దఫాగా కొందరికి స్టోన్ కటింగ్ మిషన్ల ఇచ్చేందుకు నిర్ణయించామని తెలిపారు. ఇందులో భాగంగా వంద మంది వృత్తిదారులకు స్టోన్ కట్టింగ్ పంపిణీ చేసినట్లు చెప్పారు. తమ సమస్యల పరిష్కారానికి అందరు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో 5 వేల కోట్ల బడ్జెట్ కావాలని డిమాండ్ చేశానని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధిక బడ్జెట్ కేటాయించేలా కృషి చేస్తానన్నారు. పేదవారిని ఆదుకోవడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం ద్వారా ఎక్కువ మంది యువకులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, ఇటువంటి సభలు మరెన్నో భవిష్యత్తులో జరుపుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుర్క కాశ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ అడ్వైజర్ సయ్యద్ యామిన్ భాషా, తదితరులు ఉన్నారు.

### పేదల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్న ఎమ్మెల్సీ

**– షేక్ బడే సాబ్, తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**




నిరుపేద తురక కాషాయాల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కృషి చేస్తున్నారని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాళ్లు కొట్టుకుంటూ దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న తురక కాశాల జీవన విధానం పట్ల, వారి కష్టాల పట్ల చాలించిన ఎమ్మెల్సీ వారి సంక్షేమం కోసం కృషి చేసేందుకు నడుం బిగించారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వారికి స్టోన్ క్రషర్ మిషన్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

### మనసున్న మహారాజు అమీర్ ఆలీ ఖాన్

**– సయ్యద్ షరీఫ్, తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



లక్ష మందిని లక్షాధికారులను చేయడమే తన లక్ష్యంగా ఏర్పాటు చేసుకొన్నా ఎమ్మెల్సీ అమీర్ ఆలీఖాన్ మనసున్న మహారాజు అని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ ప్రశంసలు వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఎంతోమంది నిరుపేదలకు విద్య, వైద్యాన్ని అందించి పేదల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప వ్యక్తి అమీర్ అలీఖాన్ అని పొగిడారు.



# కోర్టు సమస్యలపై పరిష్కారం చూపాలి

**- బార్ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రభుత్వ విప్ కు వినతి**

**సూర్య, వేములవాడ**

వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను కలిసి కోర్టు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండ రవి మాట్లాడుతూ వేములవాడ కోర్టు బిల్డింగ్ పైన మొదటి అంతస్తు నిర్మాణం పనులకు నిధులు మంజూరు కావడం జరిగిందని, దానికి సంబంధించి టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణం చేపట్టాలని,అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మంజూరు, కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టు పరిధిలో కలపాలని తదితర పలు సమస్యలపై వినతి పత్రంలో కోరగా ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. అనంతరం శాలువాతో ప్రభుత్వ విప్ ను కార్యవర్గం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్, కనపర్తి రాజశేఖర్ ఉన్నారు.

# తెలంగాణ అంటేనే కమ్యూనిస్టులు: సిపిఎం

**సూర్య- బిక్కనూర్**



తెలంగాణ అంటేనే కమ్యూనిస్టులని,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వెల్లడించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడిన మాటలు సిగ్గుచేటని, కమ్యూనిస్టులు బిజెపిలో చేరాలని పిలుపునివ్వడం అతని దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. అసలు తెలంగాణ అంటేనే పోరాట చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల సారథ్యంలో జరిగిన విషయాన్ని బిజెపి మర్చిపోతుందని తెలంగాణ ప్రాంతంలో 3 వేల గ్రామాలకు విముక్తి కలిగించి,పది లక్షల ఎకరాల భూములను దొరల నుండి పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని,అలాంటి కమ్యూనిస్టులను మతోన్మాద బిజెపిలో చేరాలని అనడం అవివేకం అవుతుందని అన్నారు. కమ్యూనిస్టులు ప్రజల విముక్తి కోసం పోరాటం చేస్తే బిజెపి ఆర్ఎస్ఎస్ మాత్రం బ్రిటిష్ వాళ్లకి అనుకూలంగా పనిచేసిన చరిత్ర వాళ్లది అలాంటివాళ్లు ఇప్పుడు కమ్యూనిస్టులను మారమనడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు తన మాటలను వెనక్కి తీసుకొని కమ్యూనిస్టులకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకుడు వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మొతిరం నాయక్,కొత్త నర్సింలు,జిల్లా కమిటీ సభ్యులు ముధాం అరుణ్ పాల్గొన్నారు.



# పదోన్నతి పొందిన ఏఎస్ఐకి వీడ్కోలు

**సూర్య, మాక్లూర్**

మాక్లూర్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన నర్సయ్యకు ఎస్ఐగా పదోన్నతి పొందడంతో మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి,వీడ్కోలు కలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీరు సమస్య రాకుండా చూడాలి. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

# సొసైటీ సీఈఓ సేవలు అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయంలో సొసైటీ సీఈవోగా విధులు నిర్వహించిన నర్సింలు సేవలు అభినంద నీయమని, మండల కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు చెప్పారు. గురువారం సీఈఓ నరసింహులు పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయనను సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ పొందే వరకు రైతులకు అందుబాటులో ఉండి సేవలు చేశాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సొసైటీ ఇన్చార్జి సీఈవో రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

## - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా పశుసంవర్ధక అధికారి డా. కె. సంజయ్ కుమార్ కి ఘన సన్మానం పదవీ విరమణ సందర్భంగా కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గౌరవ డాక్టర్ కె. సంజయ్ కుమార్ పదవీ విరమణను పురస్కరించుకొని, సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , డా. సంజయ్ కుమార్ ని శాలువాతో సత్కరించి, ఆయన సేవలను అభినందించారు. "డా. కె. సంజయ్ కుమార్ సేవలు ప్రశంసనీయం. వారు పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నాను," అని కలెక్టర్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అడిషనల్ కలెక్టర్ చందర్, జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, టీజీవోస్ నాయకులు దేవేందర్ శ్రీనివాస్ రెడ్డి,మరియు ఇతర టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఎం జగదీష్ సేవలు మరువలేనివి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



గత పది సంవత్సరాలుగా నాగిరెడ్డిపేట మండల ఏపీఎంగా పనిచేసిన కె.జగదీష్ కుమార్ సేవలు మరువలేనివని మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత మరియు సిబ్బంది కొనియాడారు.సాధారణ బదిలీల్లో భాగంగా మద్నూర్ మండలానికి బదిలీపై వెళ్లిన ఏపీఎం జగదీష్ కుమార్కు గురువారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో సీసీలు,వివోఏలు మండల సమాఖ్య సిబ్బంది,అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిఎం యొక్క సేవలను 10 సంవత్సరాలు ఉన్నటువంటి ఆప్యాయత సంబంధాలను అందరితో కలిసిమెలిసి ఉన్న జ్ఞాపకాలను కొనియాడడం జరిగింది.ఏపీఎం జగదీష్ కుమార్ ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఏపీఎం జగదీష్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు మీ అందరితో కలిసి మెలిసి పనిచేయడం ఎంతో ఆనందాన్ని ఒక పక్కన అందర్నీ నుండి వెళ్లిపోవడం కూడా ఎంతో బాధాకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు దత్తు,రమేష్,నారాయణ,సాయిలు,రషీద్,శ్రీనివాస్ రెడ్డి, సుజాత,స్రీనిధి అమల అకౌంటెంట్ రాజు,ఆపరేటర్ రవి అన్ని గ్రామాల వివోఏలు అటెండర్ ప్రదీప్ పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో అర్బన్ ఎమ్మెల్యే కృషి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేగా గెలిసిన నాటి నుండి లిఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ తెలంగాణ యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తే ఉత్తర తెలంగాణ జిల్లాలో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ చేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని గుర్తించి ఏళ్ల తరబడి విద్యార్థులు డిమాండ్




చేస్తున్న అంశాన్ని ఎమ్మెల్యే గత అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసెకెళ్లడం జరిగింది.ఎమ్మెల్యే కృషి వల్ల నేడు తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల నాలుగు కోర్సులతో మంజూరు చేసినట్లు ఉన్నత విద్యాశాఖ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అసెంబ్లీలో ప్రస్థావించిన అంశానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషకం

**సూర్య,లింగంపేట్**




10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు కనబరిచిన విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్మేషన్ డే పురస్కరించుకొని గురువారం నగదు పారితోషకం పంపిణీ చేసినట్లు బిగ్ హెల్ప్ సంస్థ ఫార్మేషన్ డైరెక్టర్ సలీం తెలిపారు.లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు 2024-25 సంవత్సరంలో పదవ తరగతితో అత్యుత్తమ మార్కులు కనబరిచిన విద్యార్థులు ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని పి అఖిలకు 1000 రూపాయలు, ద్వితీయ స్థలం పొందిన విద్యార్థిని జి భువనేశ్వరికి 500 రూపాయలు,9వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని డి మహేశ్వరికి 300 రూపాయలు, జి రేవంతి కి 200 రూపాయలు,8వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన జి దీక్షితకు 300 రూపాయలు,ఏం నివేదికకు 200 రూపాయలు, ఏడవ తరగతిలో ఎం వైష్ణవికి 300 రూపాయలు,ఏ ధనుష్ కి 200 రూపాయలు,ఆరవ తరగతిలో సిహెచ్ అనూష కు 300 రూపాయలు,పి జాన్సన్ కు 200 రూపాయలు,నగదు ప్రైజ్ మనీ పారితోషికం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి అంజల్ రెడ్డి,అవార్డు డైరెక్టర్ సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నరు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి శాసనసభ సభ్యులు మదన్ మోహన్ రావ్ జన్మదినం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కామారెడ్డి రక్తదాతల సమూ హం ఆధ్వర్యంలో సదాశివనగర్ మండల కేంద్రంలోని వైశ్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రక్తదాన శిబిరాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శిబిరంలో రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్తనిల్వలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు.

## కార్మిక శాఖ అధికారిని సన్మానించి న్యాయవాదులు

**సూర్య ఇందూర్**

కార్మిక శాఖ లో నిజా మాబాద్ జిల్లా కార్మిక శాఖ అధికారి పల్నాటి యోహాన్ ను గురు వారం రోజు పదవీ విరమణ చేస్తున్న సంద ర్భం గా ఆయన కార్యా లయంలో పుష్పగు చ్ఛాలు అందజేసి శాలు వాలతో కప్పి న్యాయవాదులుఘనంగా సన్మానిం చారు ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మా ట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయడం జరిగిందని భవిష్యత్తులో ప ప్రజా సేవలో ముందుండాలని కోరా రు కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ చీఫ్ కౌన్సిల్ రాజ్కుమార్ సుబేదార్ న్యా యవాదులు మామిడి విక్రం రెడ్డి శామ్ రతన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందంచే అవగాహన సదస్సు

**సూర్య మాక్లూర్**




మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య ఆదేశాల మేరకు గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.గంజాయి, డ్రగ్స్,మత్తు మందులు,గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్ సద్వినియోగం చేసుకోవలని,సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంకు ఖాతా,ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటిపి వివరాలు చెప్పవద్దన్నారు.ఆశ చూపిస్తే వాటికి అకర్షితులు కావద్దని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు డ్రైవింగ్ చేయవద్దని,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం,ఏఎస్ఐ రమేష్ రావు, పోలీస్ కళాబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



39వ డివిజన్, ఓల్డ్ ఎన్జీఓఎస్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనం భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు, ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణల అవసరం ఉందని అన్నారు, నిర్మాణానికి ముందుకు వచ్చిన కాలనీ అసోసియేషన్ వారిని అభినందించారు. ఇది స్థానిక కాలనీ వాసులకు వివిధ కార్యక్రమాల నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ప్రజల ఉపయోగం కోసం నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనం త్వరతగతిన పనులు ప్రారంభం అయ్యి ప్రజా ఉపయోగంలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, మాజీ కార్పొరేటర్ క్రిష్ణ, కొండా ఆశన్న, ఇల్లేందుల ప్రభాకర్, పార్షి రాజు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు బిడ్డర్ల ను ఎంపిక చేసిన కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా పరి ధిలోని అంగన్ వాడీ కేంద్రాలు మరియు రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లకు 2025-26 సంవత్సరానికి అవసర మైన గుడ్ల సరఫరా కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో భాగంగా, టెక్నికల్ బిడ్లను తేది జూలై 31 న ఉద యం 11:00 గంటలకు కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్, కామారెడ్డి లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ (DPC) చైర్మన్ ఆశీస్ సాంగ్వన్ ఆధ్వర్యంలో, DPC సభ్యుల సమక్షంలో, బిడ్డర్ల సమక్షంలో తెరవడం జరిగింది. ఇద్దరు బిడ్డర్ లు మాత్రమే పాల్గొనటం జరిగినది. బిడ్డర్ల నుండి అందిన టెక్నికల్ బిడ్లను నిబంధనల ప్రకారం పరిశీలించడం జరిగింది అని అర్హత కలిగిన బిడ్డర్లను ఆర్థిక బిడ్డుల దశకు ఎంపిక చేయడం జరిగినది అని పత్రిక ప్రకటన ద్వారా తెలపటం జరుగుతుంది.

## ఫిజియోథెరపీ చికిత్సల వల్ల దీర్ఘకాలిక వ్యాధులు దూరం

**సూర్య- బిక్కనూర్**



ఫిజియోథెరపీ చికిత్సల వల్ల దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని, ఫిజియోథెరపిస్ట్ నవీన్ సాయి చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో భవిత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ పరీక్షలను మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన 8 విద్యార్థిని, విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు చేశారు. ఫిజియోథెరపీ చేయడం వల్ల మానసిక ఉపశమనం కలుగుతుందని ఫిజియోథెరపిస్ట్ నవీన్ సాయి తెలిపారు. ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, ఐఆర్పి మహేందర్, తల్లిదండ్రులు కిషన్,కళావతి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బునియాది ఆదివాసి కార్యకర్తల సమ్మేళన్‌లో పాల్గొన్న కామారెడ్డి జిల్లా ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు లోక్యా నాయక్

**సూర్య నిజాంసాగర్**




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగిన తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళన్ లో కామరెడ్డి జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బానోత్ లోక్యానాయక్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బెల్య నాయక్‌కు గిరిజన హక్కుల సాధన కొరకు సమస్యలను వివరించడం జరిగిందన్నారు.ఆదివాసీలంతా ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యల సాధన కోసం కలిసికట్టుగా పోరాడాలని ఆయన సూచించారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ అంబర్ సింగ్, బాన్సువాడ ఎస్టీ అధ్యక్షుడు చందర్ నాయక్, జక్మల్ హౌసుల్తాండ అధ్యక్షుడు, సక్రు నాయక్ కమిటీ సభ్యులు, సంతోష్‌లతోపాటు ఇతర నాయకులు పాల్గొనడం జరిగిందన్నారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు**

**సూర్య పెద్ద కొడప్గల్**





గురువారం పెద్దకొడప్గల్ మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారి 161పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందారు మరో ముగ్గురుతీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిట్లం మండల కేంద్రంలోని ఓ ఇటుక బట్టి లో లారీలో ఇటుకలను నింపుకొని మద్నూర్ మండల కేంద్రానికి వెళ్ళి అక్కడ ఇటుకలను దించివేశారు. పిట్లం మండల కేంద్రానికి తిరిగి వస్తుండగా లారీ స్టీరింగు పని చేయకపోవడంతో పెద్దకొడప్గల్ మండల కేంద్రం వద్ద ఈ ప్రమాద జరిగింది.ఈ సంఘటనలో పిట్లం మండలం రూమ్ తండాకు చెందిన నర్సింగ్ అక్కడికక్కడే మృతి చెందగా,మరి ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పరిస్థితి విషయంగా ఉన్న గణేష్ ను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.మిగత ఇద్దరు బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**సూర్య బోధన్ రూరల్**

బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మిక ంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు మరియు విధుల కేటాయింపును పరిశీలించారు. రోజువారి వచ్చే రోగుల గురించి మరియు మందుల గురించి అడిగి తెలు సుకున్నారు. ప్రజలకు నిరంతరం మెరుగైన ఆరోగ్య సేవలను మరియు రోగులకు సకాలంలో చికిత్స అందించాలని సూచించారు.